క్లుప్తంగా

దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు



తాటిపల్లిలో ఎల్లమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

మునిపల్లి(అందోల్): ఆయా దేవాలయాల్లో ఆదివారం పౌర్ణమి సందర్భంగా భక్తులు దేవతామూర్తులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని తాటిపల్లి ఎల్లమ్మ దేవాలయంతో పాటు అంతారం జీవన్ముక్త సంస్థానంలో పాండు రంగవిఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులు, జీవన్ముక్త మహారాజ్‌కు మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య మధనానంధ సరస్వతీ స్వామి, శ్రీ భగవద్భక్త పరాగ పూజ్య పాద రాజయోగి వెంకటస్వామి గురుమూర్తులకు భక్తులు, శిష్యబృందం పూజలు చేశారు.

హార్ట్ సర్జరీకి ఆర్థికసాయం



కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న దృశ్యం

పటాన్‌చెరుటౌన్: కొండాపూర్ మండలం మారేపల్లి గ్రామానికి చెందిన చాకలి శ్రీహరి కుమారుడు నందుకు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. విషయం తెలుసుకున్న పీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు, జిల్లా ముదిరాజ్ కార్యవర్గ సభ్యుడు పటాన్‌చెరుకు చెందిన సాయిబాబు, యువకులు తమవంతు సాయంగా రూ.20వేల ఆర్థికసాయం బాలుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

మల్లన్నకు ప్రత్యేక పూజలు



నీలం మధు, కాట శ్రీనివాస్, నాయకులను సన్మానిస్తున్న నిర్వాహకులు

పటాన్‌చెరు: గ్రామాల్లో నిర్వహించే జాతరలతో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంటుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పెద్దకంజర్లలో జరిగిన మల్లన్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్‌ను, అదేవిధంగా కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్వామివివేకానంద సేవా సమితి కేలండర్ ఆవిష్కరణ



స్వామివివేకానంద చిత్రపటాన్ని అందజేస్తున్న సమితి సభ్యులు

పటాన్‌చెరు: స్వామివివేకానంద సేవా సమితి నూతన సంవత్సర కేలండర్‌ను పటాన్‌చెరు క్రైం సీఐ బీసన్న, ఎస్‌ఐ ప్రసాద్‌రావులు సేవా సమితి సభ్యులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శేషాద్రి క్రైం సీఐ బీసన్న, ఎస్‌ఐ ప్రసాద్‌రావు స్వామివివేకానంద చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాందేడ్‌కు తరలిన ఎమ్మెల్యేలు



నాందేడ్‌కు తరలుతున్న ప్రజాప్రతినిధులు

నారాయణఖేడ్: మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ సభలో పాల్గొనేందుకు ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తమ అనుచరులతో కలిసి తరలివెళ్లారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, పనులకు తగిన నిధులను ప్రభుత్వం వెచ్చిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం మండలంలోని వావిలాల గ్రామంలో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన కార్యకర్త మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధే లక్ష్యంగా గ్రామాలను అభివృద్ధి చేసేలా నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. పార్టీ కార్యకర్త మృతి చెందితే తగిన పరిహారాన్ని అందించేలా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు వెంకటేశంగౌడ్, ప్రకాశ్‌చారి, నవనీత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఆలయాలు, ప్రార్థన మందిరాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని కన్యకా పరమేశ్వరి ఆలయ అవరణలో నిర్మిస్తున్న గాలిగోపురం గడప పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఆలయాలను, ప్రార్థన మందిరాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, పరమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటా

వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ చంద్రశేఖర్



క్రీడకారులను సన్మానిస్తున్న చంద్రశేఖర్

పటాన్‌చెరు టౌన్: క్రీడాకారులకు అండగా ఉండి ప్రోత్సహిస్తానని పటాన్‌చెరు వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో శనివారం జరిగిన ఐదో ఆల్ ఇండియా మాస్టర్ గేమ్స్‌లో శంకర్‌పల్లి మున్సిపాలిటీ బుల్కాపురం గ్రామానికి చెందిన శ్రీను, అదేవిధంగా పటాన్‌చెరు మండలం పాటీఘన్‌పూర్ గ్రామానికి చెందిన సురేశ్‌లు సత్తా చాటాడు. 1500 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ స్థానంలో శ్రీను, ద్వితీయ స్థానంలో సురేశ్ నిలిచాడు. ఈ సందర్భంగా క్రీడాకారులు శ్రీను, సురేశ్‌ను వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆదివారం తన నివాసంలో క్రీడాకారులను సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్నీ పథకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్, మెడల్స్‌ను ఆయన అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



శివలింగానికి అభిషేకం చేస్తున్న మధు

పటాన్‌చెరు టౌన్: దీక్షతో క్రమశిక్షణ అలవడుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు, శివ స్వాములు నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీల మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో శివస్వాములు రాజేష్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీధర్‌చారి, మల్లేష్, ఎండీ కలీం, అశోక్, యాదయ్య, సాయినాథ్ రెడ్డి, రాజు, వెంకట్‌గౌడ్, వంశీ, ఎండీ అమీర్, గ్రామప్రజలు, ఎస్‌ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయండి



రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల రోడ్లు గుంతలమయంగా మారాయి. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న వాటిని పట్టించుకున్న పాపాన పోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంతల రోడ్ల కారణంగా అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఖేడ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న చిరంజీవి

నారాయణఖేడ్: ఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సీపీఎం ఖేడ్ ప్రాంత కన్వీనర్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో డివిజన్ స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక, మహారాష్ట్రల సరిహద్దుల్లో ఖేడ్ ప్రాంతం ఉండటంతో పాటు రెండు జాతీయ రహదారులు ఈ ప్రాంతం మీదుగా ఉండటంవల్ల పరిశ్రమల ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని అన్నారు. ఉపాధికరువై ఈ ప్రాంతవాసులు ఇతర ప్రాంతాలకు వెళ్ళగా వలసలకు, ఈ ప్రాంతం పేరుగాంచిందని తెలిపారు. బడ్జెట్‌లో ఈ ప్రాంతాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పార్టీ ప్రాంత కమిటీ సభ్యులు నర్సింలు, సాయిలు, లక్ష్మణ్, అంజాగౌడ్ పాల్గొన్నారు.

బస్టాండ్‌లో క్యాంటీన్ ప్రారంభం



బస్టాండ్‌లో క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్: ఖేడ్ ఆర్టీసీ బస్టాండ్‌లోని క్యాంటీన్‌లో అమ్మభోజనం హోటల్‌ను ఆదివారం ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య ప్రారంభించారు. ఖేడ్‌కు చెందిన కంఠం శ్రీశైలం రూ.10లక్షలు వెచ్చించి తన భార్య కంఠం గిరిజ స్మారకార్థం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో ఈహోటల్‌ను ఏర్పాటు చేశారు. మొదటిరోజు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు.

శ్రీశైలానికి బయలుదేరిన శివ స్వాములు



శ్రీశైలానికి వెళ్తున్న శివస్వాములు

జోగిపేట(అందోల్): మండల పరిధిలోని నేరేడిగుంట గ్రామంలో శివ దీక్ష చేపట్టిన స్వాములు ఆదివారం శ్రీశైలం దేవస్థానానికి బయలుదేరి వెళ్లారు. స్థానిక బస్వరాజ్ గురుస్వామి, ఆంజనేయులుల ఆధ్వర్యంలో సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శివ స్వాములకు ఇరుముడులు కట్టుకున్నారు. శివ స్వాములు శ్యామ్, గంగారం, ప్రవీణ్, శ్రీను, వెంకట్, దత్తు, శివశంకర్, శ్రీను శివలు బయలుదేరిన వారిలో ఉన్నారు.

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాయికోడ్(అందోల్): జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి నుంచి ప్రతీ గ్రామ పంచాయతీలో ఉపాధి పనులు ప్రారంభిస్తామన్నారు. 2022 – 2023 ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల పని పూర్తి చేయని, కూలీలు పనులకు వెళ్లాలని తెలిపారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు లేదా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లను సంప్రదించి పనులు పొందాలన్నారు. జాబ్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల్లోని కూలీలు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆధార్ అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతా ఉంటే, చేసిన పనులకు సంబంధించిన బిల్లులు జమ అవుతాయని వివరించారు.

ధర్నాను జయప్రదం చేయాలి



సింగూర్ అండర్ పాస్ సాధన కోసం సమావేశమైన నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: 161 జాతీయ రహదారిపై సోమవారం తలపెట్టిన ధర్నాకు ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని అండర్ పాస్ సాధన సమితి సభ్యులు కోరారు. ఆదివారం సింగూర్ క్రాస్ రోడ్డు వద్ద ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పల్లె సంజీవయ్య మాట్లాడారు. ఉమ్మడి పుల్కల్ మండల్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో చాటింపు వేయించి సింగూర్ క్రాస్ రోడ్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలన్నారు.

ఆర్థికసాయం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం గ్రామానికి చెందిన బాల్‌రాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. చిట్కుల్ సర్పంచ్ నీలం మధు స్పందించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన నగదును స్థానిక నాయకులు నారబోయిన శ్రీనివాస్ మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

రేపు కంప్యూటర్ శిక్షణ రెండో బ్యాచ్ ప్రారంభం

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణంలోని పాత ఐకేపీ కార్యాలయ భవనంలో తెలంగాణ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సుకు సంబంధించి రెండోబ్యాచ్ శిక్షణను ఈనెల 7న ప్రారంభించనున్నట్లు శిక్షణ కేంద్రం ఇన్‌చార్జ్ జైపాల్ తెలిపారు. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. పైతేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 70362 55867 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా బీరప్ప కల్యాణం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని భూతుర్కర్ గ్రామంలో ఐదు రోజులుగా బీరప్ప కల్యాణ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉత్సవాల్లో భాగంగా బీరప్ప కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయం వద్ద పట్నం వేసి, బీరప్ప, కామరాతి కల్యాణాన్ని ఒగ్గు కళాకారులు నిర్వహించారు. రాష్ట్ర గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాపు మలశెట్టి యాదవ్, కార్యదర్శి గాలన్న, కోశాధికారి మల్లన్న, సతీష్, కుమార్, సంగమేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రామలింగేశ్వర ఆలయంలో పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని నందికంది గ్రామంలో గల అతిపురాతన రామలింగేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ పార్లమెంట్ కోకన్వీనర్ సంగమేశ్వర్

కొండాపూర్(సంగారెడ్డి): బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృష చేయాలని ఆ పార్టీ పార్లమెంట్ కోకన్వీనర్ సంగమేశ్వర్ అన్నారు. సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. యువత చూపు బీజేపీ వైపు ఉందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకే పట్టం కడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ వచ్చే ఎన్నికల్లో పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, అశ్వంత్, నాయికోటి రమేశ్, కౌన్సిలర్ మందుల నాగరాజు, చరక లక్ష్మి పట్టణ ఉపాధ్యక్షుడు నాగారం సంతోశ్ ప్రధాన కార్యదర్శి విక్రమ్ శంకర్, సాయికిరణ్, వినోద్, ఈశ్వరీరెడ్డి, వాణిరెడ్డి, వనజరెడ్డి, సుబ్బలక్ష్మి, చందు, మట్టం శ్రీకాంత్, బూత్ అధ్యక్షులు, నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది .

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని వెల్టూర్ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో దివంగత మాజీ ఎంపీపీ పబ్బతి లక్ష్మమ్మ, బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. వారి కుమారుడు గ్రామ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. గ్రామీణ స్థాయి నుంచి మంచి క్రీడాకారులు పుట్టుకొస్తారన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, చోటు, నవీన్, వీరన్న పాటిల్, రాజు, నవీన్, కిష్టయ్య, రవి, దశరథ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

పద్మశాలి కులస్తుల నూతన అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ



సమావేశమైన పద్మశాలీలు

సదాశివపేట(సంగారెడ్డి): పద్మశాలి కులస్తుల సమస్యల పరిష్కారానికి సంఘం పెద్దల సహకారంలో తన వంతు కృషి చేస్తానని లోపలికోట పద్మశాలి కులస్తుల నూతన అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని లోపలకోట హనుమాన్ మందిరంలో పద్మశాలి కులస్తుల సమావేశం నిర్వహించి నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునిపల్లి రామకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా గడీల గణేశమ్మ, ప్రధాన కార్యదర్శిగా పోల విజయ్‌కుమార్, కోశాధికారిగా నాగారపు గోపాల్, ప్రచార కార్యదర్శిగా పట్నం సురేశ్, సలహాదారులుగా గున్నాల సత్యం, గోనే శంకర్, రమేశ్, పూల మనోహర్, కార్యవర్గ సభ్యులుగా గున్నాల సంజీవ్, పోల వెంకటేశం జట్ల గంగారాములు ఎన్నికయ్యారు.

బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేద్దాం



మాట్లాడుతున్న నటరాజ్‌గౌడ్

జహీరాబాద్: మండల స్థాయి, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ ప్రభారి నటరాజ్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం జహీరాబాద్ మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రాబోవు ఎన్నికల్లో అధికారం దిశగా కష్టపడి పని చేయాలన్నారు. మండలంలోని వివిధ సమస్యలు, నారింజ వాగు గురించి తెలుసుకున్నారు. కార్రక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.జగన్, జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అనిల్ రాథోడ్, నాయకులు అశోక్, ప్రభాకర్ రెడ్డి, జగన్నాథం, ప్రతాపరెడ్డి, సంగారెడ్డి, రవి, శ్రీకాంత్, శేఖర్, సతీష్, రాములు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు సన్మానం



జెడ్పీ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

జోగిపేట(అందోల్): మండలంలోని నాదులాపూర్‌లోని సదానంద ఆశ్రమ 37వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి.జైపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు పలువురు నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం, సర్పంచ్‌లు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, తాలెల్మ సర్పంచ్ లింగన్న, నాయకులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

జోగిపేట(అందోల్): జోగిపేటలోని పౌర్ణిమ సందర్భంగా ప్రభుమందిరం, దత్తాత్రేయ ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ రేఖప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణంలతో పాటు పట్టణానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న జాతర



పోతరాజుల విన్యాసాలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో శ్రీమల్లికార్జునస్వామి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ గోకుల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోతురాజుల విన్యాసాలతో భక్తిశ్రద్ధలతో గంగకు వెళ్లారు. కాగా 6న మల్లన్న కల్యాణం, అగ్నిగుండాలు, బోనాలు, 7న నాగవెల్లి, బోనాలు, 8న రేణుకా ఎల్లమ్మదేవి కల్యాణం, బోనాలు చేస్తారని తెలిపారు.

నేటి నుంచి 'హాథ్‌సే హాథ్' జోడోయాత్ర

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'హాథ్‌సే హాథ్ జోడోయాత్ర నేటి నుంచి గుమ్మడిదల మండలం నుంచి ప్రారంభం కానుకున్నట్లు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన గుమ్మడిదలలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేపట్టిన 'హాథ్‌సే హాథ్ యాత్ర పటాన్‌చెరు నియోజకవర్గంలో గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామం నుంచి నేడు ప్రారంభమవుతుందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్ రాంరెడ్డిబావి గ్రామంలో పర్యటిస్తారన్నారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రతీ కార్యకర్త అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



గోల్డ్‌మెడల్స్‌తో విద్యార్థులు

జోగిపేట(అందోల్): థర్డ్ నేషనల్ కరాటే, కుంగ్‌ఫూ ఆల్‌స్టైల్ సీఎం కేసీఆర్, మెఘా కప్ పోటీల్లో జోగిపేటకు చెందిన కరాటే విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. మహాదేవ్, లక్ష్మీనవలత, జోత్స్న, నిఖితలకు ఫైటింగ్‌లో గోల్డ్ మెడల్స్, ఎండీ జమీల్‌కు సిల్వర్ మెడల్ లభించినట్లు మాస్టర్ అశోక్ కుమార్ తెలిపారు.